స్వాతంత్ర్య దిన సంచిక

R.No.M 3152.
LICENCE NO. 4.

Estd. 1930

# జమీన్ రైతు

# ZAMIN RYOT

THE ANDHRA NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)

సంపాదకుడు: వెన్నకూరు గోపాలకృష్ణారెడ్డి. ఎం. ఏ. యల్ యల్. బి., ఎమ్. ఆర్. ఇ. ఎస్

| | | |
|---|---|---|
| సంపుటం 10<br>సంచిక 32 | శుక్రవారం—15-8-47—నెల్లూరు. | వెల<br>0-2-0 |

" పరిత్రాణాయ సాధూనాం
వినాశాయచ దుష్కృతాం
ధర్మ సంస్థాపనార్థాయ
సంభవామి యుగే యుగే "



# మాతరో!

—కవికోకిల శ్రీ దువ్వూరు రామిరెడ్డిగారు.

ఆలీసాంచరువంటి కూరుని రణవ్యాపారముఁ జూపెన్ని, సై
న్యాళిం బీనుగు పెంటలం జలిపి కయ్యంబందు ద్రావ్యాపసీ.
పాలుర్ గండరమిండలంచు తలవంచన్ గ్రీకుసర్దార్లు డో
ర్లీలం జూపిన చంద్రగుప్తు విర దేర్మింగాంచవే మాతరో!

అన్నల్ దమ్ములు మచ్చరించి సరలంబర్ధంబు వేరొక్క పు
ల్లన్నన్నమ్మి వృథాగ దుట్టతిదకయ్యార్థంబు గోల్పోవు రీ
తిన్నివ్రాలయు చెల్లవారె బకభక్తింగాంచి మత్స్యంబు లా
పన్నత్వంబున దింటవే కపటముం గాంచవమి మాతరో!

కపిరాట్పల్లజులైన సీతనయులింకన్ స్త్రీలపాలిండ్లపై
జిప్పుటుం జెక్కులపై ద్విగంపలముపై జెన్నారునూగారుపై
విపులం జిత్తములుంతురో సమరసంధా రౌద్రశౌర్య వ్రతో
త్సవసంధాయక భావబంధరసముల్ సంధింతురో మాతరో!

తనయుల్ సంగరవిక్రమక్రమ భుజాదర్పమ్ముఁ జూపీరఖా
ధనముల్ గాంచఁ బురా సమస్తకళలన్ ధర్మమ్ములన్ విద్యలన్
చనరన్ దక్కటిదేశముల్ త్వగడ యుద్యత్కీర్తి యుక్తముగాన్
మనవే ఆశతారకమ్ముగ ఫలింపన్ గోరికల్ మాతరో!

# ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ నిర్మాణము

—శ్రీ కొత్తపల్లి పున్నయ్య.

భారతదేశములో స్వాతంత్ర్య భానూదయమైనది కాని, దేశములో శాంతిలేదు; అశాంతి అధికమైపోయింది. మతభేదాలు, కులతత్వాలు, వైషమ్యాలు యార్థిక విలయతాండవము చేస్తున్నవి. దేశమునందు నలుమూలలా విధ్వంసకాండ తాండవించుచున్నది: విశ్వకళ్యాణముగా వెలుగొందవలసిన భారతజాతి రక్తసిక్తమై భయకంపితముగా నున్నది. ప్రజలు యీ అరణ్యమయమువ అవస్థలబారిబడి యున్నట్లు కొంతమంది నిస్పృహా హతులైయున్నారు.

ఈ వైరాగ్యాన్ని నిర్మూలనచేసి, సంకుచితత్వములు, ద్వేషభావాలను అరికట్టి శాంతిస్థాపించగల సమర్థతావాన్ని, పరస్పర ప్రేమ విశ్వాసాలను పెంపొందచేయవలసిన బాధ్యత కాంగ్రెసు సంస్థది గదా! యీ మహదాశయాన్ని, యీ గురుతర బాధ్యతను గుర్తించి అంతఃకలహాలకు, అరాచకాలకు అమాయక ప్రజలు ఆహుతికాకుండా దేశాన్ని కాపాడుటకు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గము వారు సర్దార్ గౌతులచ్చన్నగారి నాయకత్వాన మూడు నెలలపాటు పలాసాలో సేవాదళ అధికారుల శిబిరాన్ని స్థాపించుట ముదావహము. రాష్ట్రములోని అన్ని జిల్లాలనుండి హైదరాబాదు, గద్వాలసంస్థానాలనుండి ఆంధ్రులు 100 గురు యువకులు 20 మంది స్త్రీలు మూడుమాసాల్లో ఆఫీసర్ల శిక్షణను అమోఘంగా అలవరచుకొని జూలై 1 నుండి రాష్ట్రపర్యటనము చేస్తూ ఆంధ్రుల అభిమానాన్ని చూరగొంటున్నారు.

ఇటువంటి సేవాదళము ఎన్నడో నిర్మింపబడియుండవల్సింది. ఆంధ్రకాంగ్రెసునాయకులు అఖిల భారతకాంగ్రెసు మహాసభలకు హాజరైనపుడెల్ల అచ్చటి వాలంటీర్లదళాల్ని చూచి ఆనందపరవశులై అట్టివాలంటీర్ల దళాలను రాష్ట్రకాంగ్రెసు యాజమాన్యమున నిర్మించవలెనని మహాసభలలో సన్నంతవరకు నిశ్చయించుకొని తిరిగి రాష్ట్రములో ప్రవేశించినపుడు రాష్ట్రీయరాజకీయాల్లో నిమగ్నులై యీ విషయాన్నే మఱచుట నిన్నటివరకు జరిగినది. కానినేడు విప్లవనాయకుడు ఆచార్యరంగా రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షులుగా నుండుటవలన కాంగ్రెసు బలవత్తరమైన, సంఘటితమైన, సుశిక్షితమైన విప్లవసంస్థగా నుండి ప్రజాసైన్యంబవిన తేజముతో నిత్యము నవచైతన్యము కలిగియుండవలసిన ఆవశ్యకాన్ని పరంతయము గుర్తించినవారగుటచే సేవాదళ నిర్మాణకార్యక్రమాన్ని కొనసాగించి ఆంధ్రదేశములో కాంగ్రెసు సేవాదళము లేని లోటును తీర్చినందుకు ఆచార్య రంగాగారికి అభినందనములు.

సేవాదళ అధికారులు మూడుమాసాలలోనే యింతటి శిక్షణ నెట్లాపొందగలిగిరాయని కోరితుము. యుద్ధరంగ యుద్ధానంతరము విప్లవముయున్న వైనికులు ఆశ్చర్యపడినారు. ఇంతటి శక్తివంతమైన, సర్వాంగయుతమైన సుశిక్షణనిచ్చినవారు దేశభక్తి ప్రపూరితులు, విప్లవగాములు, ఆజాద్ హింద్ ఫౌజులో అనుభవాన్ని సంపాదించుకొన్న శ్రీయుతులు యల్. అప్పారావు, బి. హనుమంతరావు, పి. స్వామి, మాధవయ్యగార్లు.

ఈ కార్యక్రమమంతయు నిర్విఘ్నంగా, అఖండ విజయముతో నిర్వర్తించి, రాష్ట్ర కాంగ్రెస్ గౌరవ ప్రతిష్టలను యినుమడింపచేసినవారు '42 మహావిప్లవములో బ్రిటిషు సామ్రాజ్యవాదులకు సింహస్వప్నముగానుండిన విప్లవనాయకుడు సర్దార్ గౌతు లచ్చన్న. నిరంతరము దారిద్ర్యపీడితమగు ఉత్తర సర్కారులో యింతటి భారీ కార్యక్రమము నిర్వర్తించడము కేవలము సర్దార్ లచ్చన్నగారి శక్తిసామర్థ్యాల మీద కార్యదీక్షవల్ల. విరామములేని అవిరళ కృషియొక్క ఫలితమే అనుటలో ఆశ్చర్యములేదు. ఈ కార్యాన్ని సాధించి ఆంధ్రప్రజానీకానికి అందజేసిన సర్దార్ బిరుదమును సార్థకము చేసుకొన్నాడు. సర్దార్ జీ మొదటిరోజుల్లో ఎందరో కాంగ్రెసుపెద్దలు "సర్దార్ జీ యీ మహాభారాన్ని మోయుటకు యెవరి అండను చూచుకొని పూనుకున్నావు అందులో యీ పరిస్థితుల్లో?" అని అనేవారు. "సామాన్య ప్రజాకోటి శాంతికిగా యీ సేవాదళము ఆప్రజల నాధారము చేసుకొని యీ భారాన్ని మోయుటకు సిద్ధపడ్డాను పెద్దలందరు సహకారమిస్తే యిదెంతటిపని" అని సర్దార్ జీ తన గుండెనిబ్బరాన్ని, ఆత్మబలాన్ని తెలియజేస్తూ పెద్దలసందేహాన్ని నివృత్తిచేసేవారు.

ఇంతటితో తనబాధ్యత పూర్తికాలేదని అంటున్నాడు సర్దార్ లచ్చన్న. ప్రతిపల్లెలోను, ప్రతిపట్టణంలోను సేవాదళాలు తయారుగానున్నపుడే శాంతిని నిజముగా స్థాపించుకోగలుగుతాము. అటుకాకపోతే యింతటి కార్యక్రమమంతయు వ్యర్థమేయని హెచ్చరిస్తున్నాడు సర్దార్ జీ. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు యీ మహాకార్యాన్ని సాధింపనున్నది కావున ఆంధ్ర యువతీయువకులు ప్రతిగ్రామములో, ప్రతిపట్టణంలో సేవాదళాల్లోచేరి రాష్ట్రములో సుస్థిరశాంతిని నెలకొల్పెదరుగాక.

—



ట్రావెలింగ్ పోస్టాఫీసు.





పండిత డి. గోపాలాచార్యులవారి
అయోనా
గర్భాశయ రోగనివారిణి

ఆయుర్వేదాశ్రమము లిమిటెడ్
మదరాసు 7


## —ప్రకటన—

★

నా కుమారుడు బంగా సుబ్బరామయ్య దుర్వ్యవర్తనుడయి నా ఆస్తిని పరాధీనము చేయడం అప్పులు ప్రోనోట్లు వ్రాయించడం యీలాటి పనులు చేయుచున్నట్లు తెలుస్తున్నది. నా ఆస్తి యావత్తు నా స్వార్జితమైనది గనుక అతనికి యీలాటి హక్కు దాఖలులేదు. అతను చేయునది ఏదియు చెల్లనేరదని అందరికి తెలియపరచడమైనది.

బంగా సర్వేశ్వరయ్య,
పోన్నుమాను - నందివాడ.


సుధాచంద్రిక.
"అన్ని రోగలను అమృతముగ తగ్గించును"
అన్నిరోట్ల దొరకును
శ్రీ రామముద్రం ఫార్మసీ.
దానవాయిపేట :: రాజమండ్రి.

నెల్లూరులో గొప్ప వస్త్రాలయం.
శ్రీ
దివాకర స్టోర్స్
ట్రంకురోడ్డు, : : నెల్లూరు.

చర్మరంజన్

★

బానిసత్వము పారిపోయింది

తెల్లవాళ్లు తెరయెత్తారు

★

ఇక మనబుద్ధులు స్వేచ్ఛగా విహరించవచ్చు

చేతులు కట్టుకొన్న ఆచర్యలిక మానండి

మీ మనసుకు నచ్చిన దుస్తుల ధరించండి

రాయపరెడ్డు శంకరయ్య & సన్సు

ట్రంకురోడ్డు నెల్లూరు

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున ఆనాడు మొదలు 10 దినాలవరకు రూపాయకు అర్ధణా దగ్గించి యివ్వబడును.






మీ అందుబాటు
సలీసు ధరలలో

కావలసిన స్టేషనరీ, ఫ్యాన్సీ గూడ్సుకు

★

పొత్తూరు పుల్లయ్య శెట్టి

చిన్నబజారు — నెల్లూరు


స్వాతంత్ర్య యోధుడు

# అల్లూరు సీతారామరాజు

బ్రిటీషు సింహాన్ని 3 సంవత్సరములపాటు గడగడలాడించి వీరస్వర్గాన్ని అలంకరించిన ఆంధ్ర యోధాగ్రేసరా, జోహారులు !!!

★

" బ్రతుకొక కీర్తియు సౌఖ్యమున్బ: అనిలో ప్రాణమ్ము వీడంగ న
మృతి నారిమ్ములబిందు! పేరునకు రెండుగా వాంఛనీయంబులే
నతముగా వ్యాఘ్రతికి పేరును ప్రతిష్ఠంబొందకే డిండ న
ధ్గతియో, మాతృపదాబ్జసేవమున ప్రాందగా శ్రేష్ఠమో, మూఢరో ? "

—కవికోకిల.

జననము

పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లుగ్రామంలో 4-7-1897వ తేదిన రాజులకుటుంబంలో జననమొందారు. తండ్రి బాల్యంలో చనిపోయారు. పినతండ్రి రామకృష్ణరాజుగారి పోషణలో ఉంటుండేవారు. రామకృష్ణరాజుగారు, ఉద్యోగంలో రిటైరై ఈమధ్యభీమవరంలో, కోఆపరేటివ్ ఉద్యమంలో వ్యక్తిద్వేషంతో హత్యచేయబడ్డారు.

సీతారామరాజు తునిలో విద్యాభ్యాసం, పినతండ్రి చిబ్బుపంపేవాడేగాని, రాజు, ఇంగ్లీషులంటే అంతగా గిట్టేదికాదు అందువల్ల అంతగాదానిమీద అభిరుచించి చదవడం మానివేశారు.

పాఠశాలలో ఉండేటప్పుడుగూడా, భగవధ్యానం, ధర్మచింతనల్లో కాలంగడిపేవారు.

దేశభక్తి వీరికి ఉగ్గుబాలతోవచ్చింది. బాల్యంలోనే సన్యాసిఅయి, దేశాలన్నీ, తిరిగారు. గాంధితత్వమున్ను, చెరఖాసిద్ధాంతం పద్ధతిన్నీ, చాగా తీర్థం చేసుకున్నారు. గోదావరిజిల్లాలో పాపికొండల ప్రాంతంలో కాషాయాంబరధారియై, ఈ బాలసన్యాసి సంచరించేవారు. శాస్త్రాలు, అద్వైతవాఙ్మయం, జ్యోతిష్యం, చదివారు. జ్యోతిష్యమంటే ఎక్కువ అభిమానంగూడా. మంచిన్యూరద్రూపి-నానబాలువంటి వలువలు, మీసంకట్టు గడ్డం ముందువచ్చిందట. వీరివద్ద మహానుభావుల లక్షణాలు వున్నాయని, రాజుగారితో పరిచయమున్న ఒకరు చెప్పినారు

వీరికి మంత్రశాస్త్రమందుగూడా, ఎక్కువ పాండిత్యం వగలదు ఏదో దేవతఉపాసనగూడా ఉండేదని, అది రాత్రిగా సిద్ధిగానముండే సిమాకీలో ప్రవేశించవలని వచ్చిందట వీరు అనుపాసనామహిమతోముందుజరుగబొయ్యే విషయాలనుచెప్పేవారట.

ఒకనాడు తన అవ్వ చనిపోయినట్లు కృష్ణాదేవిపేటకోవి ఒకమిత్రునితోచెప్పి తాను వెళ్లివస్తానని అన్నాడట. అందుపై ఆ మిత్రుడు ఆమాటను నమ్మలేదు, జాబువ్రాసి అడిగితేమో. ఆమెకు జబ్బుగావున్నట్లు బోధపడిందట, వారంరోజులైన తరువాత కార్డువ్రాసి కనుక్కొంగా, రాజుముందుగా చెప్పినరోజునే, ఆమె చనిపోయింది సిజమనివార్త వచ్చిందట.

పితూరీరోజుల్లో పోలీసులు, రాక మున్నగువిషయాలనుగూర్చి ముందుగా చెప్పేవారట. ఒకనాడు పితూరీలో ఒక సైన్యాధిపతియైన, మల్లుదొరయున్నూ, రాజున్ను, మరిద్దరి సైనికులతో కలిసి అన్నవరం కొండఎక్కి, దేవాలయంలోకి పోదాము" కాకినాడ నుండి పోలీసులు లారీలలోవస్తున్నారు, మనంయిక తిరిగి వెళదామని చెప్పి కొండ దిగేటప్పటికి, సాయుధపోలీసు లారీలలోవచ్చినవి, వారు అక్కడనించి వెళ్లిపోయారని వీళ్లను చూస్తూగూడా పోలీసు ఏంచేయలేక గుడ్లుమిటకరిస్తూ లారీలనుండి క్రిందకు దిగనేలేదని, మల్లుదొర చెప్పాడు.

యిట్లాంటివెన్నో సాక్ష్యాలవల్ల రాజు మహాత్ముడని మన్యప్రాంతం కోయదొరలందరూ నమ్మేవారు.

రాజుగారు బాలసన్యాసిగా ఆ ప్రాంతం తిరిగేటప్పుడు, ఆ మన్య ప్రాంతంలో ప్రభుత్వంవారు కొత్తగా రస్తాలువేయడానికి ఉద్యమించడం ఈకార్యంమీద "బాస్టి"అను తహసీల్దారును నియమించడం, అతను కూలీలచేత చాకిరి చేయించి, కూలి ఇవ్వక యివ్వకుండా యితడు కూలికిరానివాళ్లను మహా దారుణంగా హింసిస్తూ, మహాబాధలు పెట్టడం ప్రారంభించాడు ఈ బాధలవల్ల ఆ ప్రాంతప్రజలు తిట్టుకోలేక విస్సహాయులై విలపిస్తున్నారు. అంతకుముందు నుంచీకూడా, ఈశ్వరదత్తమైన అరణ్య ఫలసాయాలనుగూడా, అనుభవించే హక్కులున్న ప్రజలను ముట్టుకోనీకుండా చేయడం, మున్నగు అడివి ఇబ్బందులతో విసిగిపోయివున్న ఆ ప్రాంతీయులకు ఈ బాస్టి పెట్టేబాధలు, పుండుమీద కారంజల్లినట్లయింది ప్రజలు ఈబాధసహించలేక విప్లవానికి సిద్ధంగావున్నారు.

యింతలో రాజుగారిసంచారం. వారియందు ప్రజలకు, అభిమానం ఎక్కువగావడం ఏర్పడింది, రాజుగారు ఆసల్లంతటాతిరిగి, పంచాయితీలు స్థాపించడం, ప్రజల్లో త్రాగుడుమాన్పించడం, ప్రచారంచేస్తూ ఆ ప్రజాసమూహాన్నంతా ఏకముఖానికి తెచ్చారు. ఆ బాస్టి దర్మాన సహింపాలేం వాస్తవ్యులు గామగంటం దొర మల్లుదొరగారలు రాజుకు శిష్యులైనారు. ఈ కారణంతో గట్టుపానకాలు మునసబుగిరినుండి గంటందొరను తీసివేయడంగూడా జరిగింది. రాజుప్రజల్నంతా ఏకముఖానికి తెస్తున్నాడని, గవర్నమెంటువారు సాగనివ్వడంలేదని వ్యతిరేకానికి దిగోవ్వటోయింది. రాజుగారు కృష్ణాదేవిపేట రామాలయంలోనివాసం, ప్రభుత్వోద్యోగులు ఆయనవద్దకు వచ్చి ఆయన్ను మందలించారు. పైడిపుట్టివద్ద యిస్తా ఎకరాలు భూమినిస్తామని భ్రమపెట్టారు "కలంతునే ప్రభుతమాయల్ తీర చిత్తంబులా" ఈమహానాయకుడు లొంగలేదు.

తర్వాత రెండుసంవత్సరాలు కాకినాడదాకిలోగా జరని విర్భంధంప్రయోగించారు. అప్పుడు తూర్పుగోదావరిజిల్లా కలెక్టరు. ఒక మహమ్మదీయుడు వుండేవాడు. వారికి రాజుగారంటే మహాప్రీతి. ఆయనచెప్పిన భవిష్యత్ జోస్యమంతా స్వానుభవంలో సరిపోతున్నందువల్ల రాజుగారియందు ఎక్కువగురుత్వమేర్పడింది. క్రమంగా చనువు హెచ్చింది. తనవద్దనే వుండకానేవారట పర్యంతస్థానం 740 దినములు యిట్లా అనుకుంటుండగానే జరిగినవి.

ఒకనాటి రోజు కలెక్టరు క్యాంపువెళ్లుతున్నారు. వెళ్లేటప్పుడు రాజు తన్ను యిందులోనే యిమ్మని కోరాడట. త్వరగానేవస్తాను, వచ్చి విడుదలచేస్తాను అని కలెక్టరు చెప్పగా "నీవుతిరుగారావు ఇకనీకుగంటమున్నది" అని రాజు చెప్పగా కలెక్టరు దానిని నమ్మక రాజుగారికిమాత్రం ఠలీజు అర్థరు వేసి కారులో మకాం వెళ్లినాడట కొంతదూరం వెళ్లేటప్పటికే విపరీతమైన కడుపునొప్పి రావడం ఆబాధకు తట్టుకోలేక డ్రైవరుతో కారును రాజమండ్రిఆసుపత్రికి తీసుకుని పొమ్మన్నాడట. కొంతదూరంవెళ్లేటప్పటికే కారులోనే ప్రాణంపోయిందట

రాజు మధ్యాహ్నం కాకినాడలో విడుదలపొంది నల్లమైల్లు కాలినడకనునడిచి రాత్రి పొమ్మిదిగంటలకు మన్యంప్రాంతంగూడెం చేరుకొని, నవీంపాలెంవెళ్లి, మల్లుదొర యింటియందుసిద్ధి కొండసిరిజాడ "స్వామి" అనివచ్చి బైటికివచ్చారట అంతే యిక తరువాత సుమారు పదహారుసంవత్సరాలకు తిరిగివెళ్లామనిద్దరముయిల్లు. అదినం మధ్యాహ్నం ఒక

—సశేష !! [illegible]

# జోహారులు!

స్వాతంత్ర్యోదయ మయ్యింది
సువర్ణకిరణములవిగోంది,
సత్యసంధుడు గాంధిదేవుని
సత్యాగ్రహ ప్రతిఫలమంది
జై. జై. జై. జై. జై. జై.
జోహారులివేగొనుమా మాగాంధీ

**మాడర్న్ కేఫ్,**
నెల్లూరు



## షాపుసామాను లన్నిటికి

గు
సు
షా
టి

**రాజమన్నారు,**

శివరంవారిపేట — నెల్లూరు.



## మీ మనసుకు నచ్చిన నగల నందించేవారు

★

**ధనలక్ష్మి & కో**

చిన్న బజారు — నెల్లూరు.

ప్రొప్రయిటరు: గుండాల శేషారెడ్డి.



## గ్రైపెలిక్సు

బిడ్డల

జ్వరము, ఈడ్పులు, వాంతి, భేదులు, కడుపునొప్పి, దుబ్బు, దగ్గులకును . బలవర్ధకముగను పనిచేయుటలో సాటిలేనిది.

**ది సింథెటిక్ మెడికల్ ప్రాడక్ట్సు**

బ్రాంచి ఒంగోలు — జి. టి. మద్రాసు.


## ప్రకటన

మైకాగని అమ్మకం అని తే 1—8—47 ది పత్రికలో నోటీసువేసియున్నది. యీగని గూడూరు తాలూకా మంగలపూరు పట్టాభూమిలో కడవపాటి వెంకటప్పవల్ల 30 సంవత్సరములక్రిందట పెట్టబడి సర్కారాక నష్టపడి విడిచిపెట్టబడిపోయిన వరలక్ష్మి గని మోపూరు ముప్పుకృష్ణారెడ్డిగారు మోసపోయి 0 యేండ్ల కిష్టులకు తీసుకొని పనులుచేసి చాలానష్టపడి పనిసిలిపివేసియున్నారు. గనిలో, లోపం చాలా దేంటరు. పూటబాస్తి. నిరుక బంధిమున్న. గనుక జాగ్రత! జాగ్రత!!

వి. వెంకయ్యనాయుడు,
గూడూరు.

---

కనిగిరి డి॥ ము॥ కోర్టులో.

**O. S. No. 111 of 1947**

| | | |
|---|---|---|
| కుర్రా రామయ్య | .... | వాది. |
| దాసెట్టి చిన్నబ్బయ్యవగైరా | .... | ప్రతివాది. |

(4) బందారు వెంకటేశం అనేవారు S/o కోటయ్య

యీనెంబరున వాది దావాసెయ్యాబు ఆస్తియందు విక్రయపు హక్కును స్థిరపరచుకొని స్వాధీనము పొందుటకు దావాదాఖలుచేసినందుకు నోటీసునిమిత్తం తే 19—8—47 దికి వాయిదావేసియున్నారు మీ లత్తే పనుల హాయిదారోజు పగలు 10 గంటలకు కోర్టులో తెలుపుకోవలెను. లేనియెడల మీసరోక్షమున తీర్మా నించబడును.

కే. క్రిష్ణారావు, వాదివకీలు

# జమీన్ రైతు

సర్వజిత్ అధిక శ్రావణ బహుళ చతుర్దశి
15—8—1947 : : శుక్రవారము

## ఆగష్టు 15

భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలో ఆగష్టు 15 ఒక చరిత్రాత్మకదినం; అందువల్ల అది చిరస్మరణీయం; భావిభారతంలో గూడ అది స్వాతంత్ర్యదినం.

భారత స్వాతంత్ర్య సంపాదనా వేదన ప్రప్రథమంగా 1857 ప్రాంతంలో రేకెత్తింది. 1947 ఆగష్టు 15 స్వాతంత్ర్య ప్రత్యక్ష స్వరూపం మనకు కనబడుతుంది. కాని, గత అరువది సంవత్సరాలలో మనము నేటినుండి అనుభవించబోవుచున్న స్వాతంత్ర్యం కొరకు ముందుచూడనిదినంలేదుగదా, ఆ సర్వమంగళ దినం నేడు వచ్చింది. అట్టి శుభ సమయం రావడానికి భారతీయులలోనేగాదు బ్రిటిష్‌వాళ్లలోగూడ కారకులైనవారు లేకపోలేదు. వారిలో అట్లీ, మౌంట్‌బాటెన్‌లు ప్రథమగణ్యులు. చిరకాలంగా భారతీయులు వేచియున్న స్వాతంత్ర్యం సిద్ధింపడానికి వారిద్దరి ప్రయత్నం గణనీయం అంటే అత్యుక్తి కానేరదు. అనేక సంవత్సరాలుగా అఖిల భారత కాంగ్రెసు, భారతభాగ్యవిధాత బాపూజీ నాయకత్వాన సలిపిన మహత్తర స్వాతంత్ర్య పోరాటం ఆగష్టు 15 తో ఆగిపోతుందనే చెప్పాలి.

భారత స్వాతంత్ర్యసిద్ధితో భారతఖండం ఖండింపబడుటకు భారతీయులు విచారిస్తున్నారు. కాని, అట్టిఖండన చరిత్రలో తప్పుకోడానికి వీలుపడని ఘట్టమని తెలుసుకోగలిగితే మనం విచారపడనవసరంలేదు స్వాతంత్ర్య సంపాదనకు తమ సర్వస్వం ధారబోసి ప్రాణాలను సైతం అర్పించినయోధులు మనకు నేడు లేరను ఆవేదనగూడ మనలో రేకెత్తుతున్నది. అట్టి వీరులకు జోహారుల నర్పిస్తున్నాం. ఆగష్టు 15 తో భారతదేశం ప్రపంచంలో ఒక ప్రముఖదేశంగా గణింపబడుతుంది; భారతదేశ గత సుప్రసిద్ధచరిత్ర ఎంతోవుంది; భావిమహోజ్వలచరిత్ర ఎంతోవుండబోతుంది. నేడు సంపాదించిన స్వాతంత్ర్యం అశాశ్వతంగాపోదు; అది చిరస్థాయి. నేడు బానిసత్వానికి స్వస్తి చెప్తున్నాం. స్వాతంత్ర్యానికి సుస్వాగతమిస్తున్నాం. ప్రాతయుగం అంతరించింది; క్రొత్తయుగం అవతరిస్తున్నది; బాపూజీకి గౌరవసూచకంగా దానికి గాంధియుగం అని నామకరణం చేయడం అత్యుత్తమం. నిన్నటివరకు దేశం మనదైనా ప్రభుత్వం పరాయివాళ్లది; నేటినుండి దేశం మనది, ప్రభుత్వంమనది, ప్రభువులం మనము. కాని, మనము అనుభవించబోతున్న స్వాతంత్ర్యం రాజకీయస్వాతంత్ర్యమేనని, అది ఆర్థిక స్వాతంత్ర్యంగాదని ప్రతి భారతీయుడు తెలుసుకో గోరుతున్నాం.

ఆగష్టు 15 నుండి స్వతంత్ర భారతం అధినివేశ హోదాతో వ్యవహరిస్తుంది; అది స్వదేశ విషయాల్లో గాని, విదేశ వ్యవహారాల్లోగాని సర్వస్వతంత్రంగా వ్యవహరిస్తుంది; అధినివేశ పార్లమెంటుకే సర్వాధికారాలుంటాయి. రాష్ట్రీయపరిపాలన విషయంలోగూడ ఎన్నో మార్పులువస్తాయి.

నేడు స్వాతంత్ర్య భానూదయమైంది. కాని, ఈ స్వాతంత్ర్యం ఎట్టిదనేవిషయం మనం ఆలోచించుకోవాలి? నేటినుండి మనం వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని రాజకీయస్వాతంత్ర్యంతోపాటు అనుభవించబోతున్నాం. ఏ వ్యక్తిగాని తన యిచ్ఛగా తాను జీవించేదానికిగాని, తాను ఉద్యోగం సంపాదించుకోడానికిగాని, తాను కనీసజీవితావసరాలను తప్పిపోకుండా గడించగలిగేదానికిగాని అవకాశం ముంటుంది. ఇట్టి ఆర్థికస్వాతంత్ర్యం ఏ స్వతంత్రదేశ భావిభాగ్యోదయానికి గాని అతి ముఖ్యం; అదిలేనినాడు స్వాతంత్ర్యం నీటిబుగ్గలా మనకు కనిపిస్తుంది. కాని, వ్యక్తిస్వాతంత్ర్యం అన్నప్పుడు చట్టవిరుద్ధంగా వ్యవహరించడానికి వీలుంటుందా? వుండదు. ఉంటుందనుకోడం తప్పు. అలా అనుకున్నప్పుడు దేశంలో శాంతి, రక్షణ యెక్కడ వెదికిచూచినా వుండబోదు; అంతా అల్లకల్లోలం అవుతుంది.

వ్యక్తిక్షేమంతో దేశక్షేమాన్ని బలపరచిననాడే స్వాతంత్ర్యానికి ఒకఅర్థంవుంటుంది. అందువల్ల ఒకవ్యక్తి అనుభవించే స్వాతంత్ర్యాన్ని ఇతరులూ అనుభవించేట్టుచూడాలి, అప్పుడు దేశక్షేమం తప్పదు. భారతీయులు స్వాతంత్ర్య సంసిద్ధితో ప్రపంచ శాంతిక్షేమాలకు, సత్యం న్యాయం, ధర్మసంస్థాపనకు దారి తీయాలి.

నేటినుండి మనం అనుభవించబోతున్న స్వాతంత్ర్యం మన సంపూర్ణ స్వాతంత్ర్యసిద్ధికి అంకురార్పణేగాని అత్యంగాదు. అది భారత సంపూర్ణ స్వాతంత్ర్యానికి, భారతజాతి అభివృద్ధికి ప్రథమసోపానం. అందువల్ల సర్వస్వాతంత్ర్యానికి యిప్పటినుండే దారి ఏర్పరచుకోవలెనంటే అధినివేశ కేంద్ర ప్రభుత్వాలు, రాష్ట్రప్రభుత్వాలు భారత పునర్నిర్మాణ విషయాలన్నిటిలో సహకారంతో మెలగాలి, పరిపాలనా సమస్యలన్నీ చక్కగా పరిష్కరింప బడవలెనంటే ప్రభుత్వద్వయం సంఘీభావాన్ని ఏర్పరచుకోవాలి; సహనతతో మెలగాలి; జాతీయశక్తిని సమీకరించుకోవాలి జాతీయనైపుణ్యం సవ్యరీతుల ప్రకాశించేట్లు చూడాలి.





ఆచార్య రంగా

---

ఇరుపులపాడు గ్రామంలో 15 తేది ఉ॥ 7 గం॥లకు స్వాతంత్ర్య దినోత్సవం జరుగుతుంది. జాతీయపతాక ప్రతిష్ఠ శ్రీ పుల్లెల రత్తయ్యగారిచే జరుగును, రాత్రి 8 గం॥లకు శ్రీ పుల్లెల రామయ్యగారి అధ్యక్షతన బహిరంగసభ జరుగుతుంది శ్రీ పేర్ని సుబ్బారావుగారు సభను ప్రారంభిస్తారు. యువజనకాంగ్రెస్ సభ్యులచే "కాంగ్రెసు విజయము" అను నాటకము ప్రదర్శింపబడును.

---



బాంబులకు గుండెజూపి జవాబునిచ్చి,
కఠిన సామ్రాజ్యవాద రాకాసిని బాది
సింగపూరున నాడు గర్జించినావు;
"ఛలో ఢిల్లీ" నేటికి నిజమైయున్న
ధన్యతముడవునీవు నేతాజిచంద్ర!!

— జమీన్ రైతు

## నెల్లూరుజిల్లాలో స్వాతంత్ర్యదినోత్సవాలు

నెల్లూరులో కో-ఆపరేటివ్ బ్యాంకు ప్రక్కనున్న మున్సిపల్‌హైస్కూలు ఆవేశంలో ఆగస్టు 15 తేది ఉ॥ 9.30 గంటలకు జిల్లాకలెక్టరు శ్రీ యస్. గోపాలరెడ్డిగారు జెండాయోగానికి శంకుస్థాపనచేస్తారు.

• • •

ప్రభుత్వం ఆగస్టు 15, 16 సెలవుదినాలుగా ప్రకటించింది. అధికార ఉత్సవాలలో పోలీసుప్రదర్శనాలు, పతాకవందన సమర్పణం, ఉత్సవం, బహిరంగసభ ముఖ్యకార్యక్రమము.

• • •

కనుపర్తిపాడులో 15 తేది ఉ॥ 7-30 గంటలకు పంచాయతీబోర్డు ఆధ్వర్యమున స్వాతంత్ర్యదిన మహోత్సవము జరుగుతుంది. శ్రీ ఆనం వెంకట సుబ్బారెడ్డిగారు అధ్యక్షత వహిస్తారు.

• • •

నెల్లూరులో ఒక నూతనసోదను తెరచి పెట్టిన నెర్రాలావినం (విద్యార్థినవసంగృహం) 15 తేది ఉ॥ 10 గంటలకు స్వాతంత్ర్యోత్సవం జరుపుతుంది.

• • •

నెల్లూరు అనాథశిశు శరణాలయ బాలబాలికలు ఈదినం సా॥ 4-30 గంటలకు స్వాతంత్ర్యదిన మహోత్సవాన్ని జరుపుతారు. ఆనాపమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు సెల్యూట్ తీసుకుంటారు.

• • •

నెల్లూరుజిల్లా హిందూస్థాన్ స్కౌట్ సంఘం వారు నెల్లూరు అనాథ శిశుశరణాలయంలో ఈవేళ ఉ॥ 11 గంటలకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని నెల్లూరుజిల్లా స్కౌట్ కమీషనర్ శ్రీ ఏ. వి. రెడ్డిగారి ఆధ్వర్యమున జరుపుతారు.

• • •

కోవూరు తాలూకా కాంగ్రెస్ సంఘనేతృత్వం శ్రీ పర్వతరెడ్డి వెంకటరమణారెడ్డి ప్రభృతులు 8, 9, 10 తేదులలో తాలూకాలో పర్యాటనము జరిపి 15 వ తేది స్వాతంత్ర్యదినోత్సవాలు ప్రతి గ్రామంలో దిగ్విజయంగా జరుగునట్లు ఏర్పాట్లుచేశారు.

• • •

నెల్లూరుజిల్లా మాజీసైనిక సేవాదళంవారు నెల్లూరు పాగతోటలో 15 తేది ఉ॥ 8 - 30 గం॥ లకు సమావేశమై అచ్చటనుండి పేరు మిలిటరీ దుస్తులలో శ్రీ ఏ వి రెడ్డిగారి ఆధ్వర్యాన పురవీధులగుండా స్వాతంత్ర్యోత్సవాన్ని తీసుకెళ్లుతారు.

• • •

నెల్లూరు శ్రీ సరస్వతి నాట్యమండలి ఆధ్వర్యమున స్వాతంత్ర్యదినోత్సవం శ్రీ కామరాజు గడ్డ శ్రీనివాసరావుగారి అధ్యక్షతన జరుగుతుంది. శ్రీ పెళ్లకూరు గోపాలకృష్ణారెడ్డి, శ్రీ ఆత్రేయ ప్రభృతులు ఉపన్యసిస్తారు.

• • •

15 తేది ఉ॥ 9 గంటలకు నెల్లూరుజిల్లా మోటరు కార్మికసంఘం నెల్లూరు ఉత్తరపు దమ్మప్రాంతంలో స్వాతంత్ర్యోత్సవం జేసుకుంటుంది.

• • •

నెల్లూరుజిల్లా భారత క్రైస్తవసంఘంవారు 15 తేది సా॥ 6-30 గం॥లకు టౌనిమెమోరియల్‌హాల్ స్వాతంత్ర్యోత్సవసభ జరుపుతారు.

• • •

ఆగస్టు 16 తేది సా॥ 6 గం॥లకు దామరమడుగులో స్వాతంత్ర్యోత్సవం శ్రీ పెళ్లకూరు గోపాలకృష్ణారెడ్డిగారి అధ్యక్షతన జరుగుతుంది.

---


# స్వరాజ్యంకోసం

ప్రాణాలిచ్చిన త్యాగమూర్తులకు
సత్యాగ్రహంనర్పిన శాంతిసైనికులకు
జైళ్లలో కృశించిన విజయవీరులకు

## స్వాతంత్ర్యదినమున

మా

## హృదయపూర్వక కృతజ్ఞతావందనములు

మారంరెడ్డి రమణారెడ్డి,
164 వెస్టు 88 స్ట్రీట్ - న్యూయార్కు.
మేనేజింగ్‌పార్టనర్.

మారంరెడ్డి రాఘవరెడ్డి & కో.,
మైకామర్చంట్సు - గూడూరు.







# జమీందారీ రద్దుబిల్లు

—O—

## ఈవిషయంతో జరుగుచున్న కార్యకలాపాలు

### క్యాబినెట్‌లో చర్చ

ఆగస్టు 9 తేది జరిగిన క్యాబినెట్ రద్దుబిల్లు చర్చకువచ్చినట్లున్నూ, దీని పరిశీలనకు శ్రీ వెంకటరామశాస్త్రి, గోపాలరెడ్డి, భక్తవత్సలం, సుబ్బరామన్, చంద్రమౌళి గారలను ఉపసంఘంగా వేసినట్లున్నూ తెలుస్తున్నది.

ఈ ఉపసంఘంవారు ఢిల్లీలో 24 తేదిన సమావేశమై యీ బిల్లును పరిశీలిస్తారట

క్యాబినెట్ తిరుగా సెప్టెంబరు 10 తేది మద్రాసులో గూడా యీ బిల్లునుగూర్చి తుదినిర్ణయం చేస్తారట

### జమీందార్ల రాయబారం

జమీందారులు, రద్దుబిల్లు విషయంలో తమకుంటు కష్టనష్టాలు, తమకోర్కెలను తెలుపుతూ బొబ్బిలి రాజాగారి ఆధ్వర్యాన 12-8-47 తేదిన ప్రధానమంత్రిగారివద్దకు రాయబారంవెళ్లి మెమోరాండం సమర్పించినారు. రెవిన్యూమంత్రిగారుగూడా సమక్షంలో వున్నారు. ఆ మెమోరాండంలో బొబ్బిలిరాజా మునగాల, పిఠాపురం, తెంబ్రోలు జమీందార్లసంతకాలుమాత్రమున్నవి. జమీందార్ల సంఘాధ్యక్షులు వెంకటగిరి రాజాగారిసంతకం లేదు. కారణం: తాను యీ జమీందారీవర్గంలో చేరనని, స్వతంత్రరాజననే వాదం యింకా విల్లాలోవున్నదనే పూహించవలసియున్నది. (వారి విజ్ఞప్తిలో విషయాలు వచ్చేవారం)

### బిల్లు మెప్పుపొందుచున్నది

రద్దుబిల్లు సెప్టెంబరు 10 తేది క్యాబినెట్‌లో చివరరూపాంతరించి 11 తేదినుండి జరుగు పార్లమెంటులో చర్చకువస్తుందనీ, సెప్టెంబరు 15 తేదినుండి జరుగు శాసనసభలో ప్రవేశపెడతారనీ తెలుస్తున్నది.

### జమీన్‌రైతుల రాయబారం

జమీన్‌రైతుల రాయబారం 9-8-47 తేదిన వెళ్లుటకు నిర్ణయింపబడినది. జమీందార్లకు అసలే పరిహారం యివ్వనక్కరలేదనే రైతులపక్షవాదం.

### అర్జినెన్సు – చట్టం

జమీందారీలలోని సాముదాయక భూములు, వగైరాలు అన్యాక్రాంతము చేయరాదని అర్జినెన్సుగూడా ప్రకటించబడి యుండెను. అది వచ్చేశాసనసభలో చట్టము చేయవలసియుండును. ప్రయత్నముగూడా జరుగుచున్నది.

### జమీందారీ - పాలకులు

జమీందారీ పద్ధతులను దాహాపోర్ట్లు వెల్లడిస్తున్నారు భూములు, కాంగ్రెసువారుగూడా పోరాడుచున్నారు. రాజకీయవాదులుగలవారికి గూడా న్యాయంకలుగవలెనని యున్నది. వారివల్ల, వారిరాయదారం సాగవలెనియున్నది ఆ విషయాలు ముందు.

• • •

రెవిన్యూమంత్రి శ్రీ ప్రకాశం పెంకటరామశాస్త్రులుగారు 18 తేది రాత్రి మెయిలులో బైజవాడ విశ్వమగోదావరిగుండా రం వెళ్ళుచున్నారు.

20 తేదీ ఢిల్లీవెళ్ళి 27 తేది తిరుగా మద్రాసు వస్తారట —మా ప్రత్యేకవిలేఖరి.

---


కనిగిరి డి. ము. కోర్టులో.
అసలు నెం 572 of 1941

నెరెళ్ల చంద్రమౌళి .... వాది

1 షేకు ఖాశింపవగైరాలు
4 షేకు నాజర్‌హుస్సేన్‌బాష్యా ఖాశింబి } ప్రతివాదులు

ఈ నెంబరువ లేటు నాజర్ హుస్సేన్ తాలూకు 4 ప్రతివాది స్వాధీనములోని ఇంకా క్రింద వివరించిన స్థిరాస్తిని కోర్టువారు బహిరంగముగా 25-8-47 తేది పగలు 12 గం॥ నుండి వేలంవేయుదురు. కావలసినవారు పాటపెట్టుకోవచ్చును.

ఆస్తివివరము: నెల్లూరు డి కొండాపురం సబ్-డి. లో చేరిన తల్లిదాడుగ్రామంలో: [తూ] బజారు. [ద] దిలావర్‌ఖాశింసాహెబ్ స్వాధీనంలోని మిద్దె [ప] షేకు కరీం పీరాసాహెబ్ సంబంధం. [ఉ] షేకు నబీసాహెబ్‌స్థలం. యీలోని నడుదేటి వాలు అంకెలుముల మట్టిమిద్దెయున్నూ, మిద్దెతోటుగున్న స్థలం పైకప్పు తలుపుద్వారం క్రం జకల 2 న్నూ వరుస మిద్దెకు పశ్చిమం కోస్థలం. [తూ. ప] 6 మూరలు, [ఉ. ద] 6 మూరలున్నూ క్రయం వగైరాలకుపాట రు 300—0—0 లు.

కే. రామనారాయణశర్మ, వాదిప్లీడరు.



# భారత స్వాతంత్ర్యము లభించినది

— యిక —

మీ భవననిర్మాణమునకు కావలసిన కొయ్య కూడా లభిస్తుంది.
హిందూస్థానంలో టేకుకొయ్యకు ప్రసిద్ధి మహాకోసల (సి. పి.)

— అట్టిది —

వ్యయప్రయాసలకోర్చి మేము తెప్పించియున్నాము.
మీకు కావలసిన అన్నిసైజులు సప్లయిచేస్తాము.

ట్రంకురోడ్డు. నెల్లూరు

మీ అభిమానపాత్రులు,
అక్కన వెంకయ్య & సన్సు



## భారతస్వాతంత్ర్యదినమున అందరికి అభినందనములు



అన్నిరకముల మన్నికగల క్రొత్త రేడియోలను కరెంటు - బ్యాటరీ
నిపుణత గల రిపేరులను సకాలమున యిచ్చుటకు

★ ★

మనీ సే రే డి యో హౌ స్,

సంతపేట నెల్లూరు

తిరువాన్కూర్ సోదరీమణుల

# ★ భరతనాట్యము ★

**24—8—47 ఆదివారం రాత్రి 9-30 గం.**

శ్రీ కస్తూరీదేవి విద్యాలయ సహాయార్థం

★

నెల్లూరు

వినాయకహాలో

★

## లలిత—పద్మినిగారల

లాస్య విన్యాసం

అనన్యం—

అపూర్వం—

అమోఘం —

అసామాన్యం—

★

వీరి కళానైపుణ్యాన్ని—

నటనాకౌశలాన్నిగూర్చి—



భారతదేశంలోని, హిందూ, మద్రాసు—ఫోరం, బొంబాయి—బొంబాయి క్రానికల్—ఫ్రీయిండియా, మద్రాసు—ఇండియన్‌న్యూస్ క్రానికల్ ఢిల్లీ—సండేటైమ్సు, మద్రాసు—అపర్ టైమ్, మద్రాసు—మున్నగు పత్రికలు పొగడియున్నవి.

లాహోరు సుప్రసిద్ధ నర్తకి, శ్రీమతి తారాచౌద్రి గూడా వీరి నాట్యకళావిభవాన్ని ప్రస్తుతించినది.

అమూల్యావకాశాన్ని జారవిడువవలదు.

సీట్లకు నంబర్లు వేయబడును.

## విచిత్రాద్భుత నూతనోపదేశ చికిత్స

సర్వవిధమైథున దుర్బల్యవ రోగపీడిత స్త్రీపురుషులారా సర్వశక్తిని నామరక్షిపొంది మళ్లీ పంది సామాన్యముగా నూటికి తొంబైరోగములు మనోవైధున క్రియాదుర్బల్యమువలన కలిగినవని భూత భవిష్యద్వర్తమానములు తెలియుండగు మద్గురువరేణ్యుదిహారపు రోగములున్నా దుర్వర్తనలున్నా పరీక్షించి చెప్పబడును కారణావధియుండేగాక ఇంది ఇంతోతరములు ప్రబల దారిద్ర్యయినను ఈ యోగము నర్పిలెరు నా దైవరమే యీ వ్యాధిహారమని నాకు వియోపించినవారికి గుర్వాజ్ఞ తెల్పుటేగాక ఒక సంవత్సరము దాస్యంబుచేసెదను.

— క్రమము —

రశినావద్ద తొమ్మిదివారములుండవలెను వారము 1-5 రు 1—10—0 వరి ఆదాయం సంతన 9 వారములకు మీ అగ్రమునో సహాపంపండి 9వ వారము రసోపదేశములు పథానముతో పంపెదను దగ్గరవారు 9 ది వారములు నన్నంటి పుపదేశము పొందవచ్చు.

సోదరిసోదరులారా నే మనుర ప్రాయంబున హిమవగ్గిరి కందరంబుల తపాగ్రతనాచారిపు మద్గురుకృపవైన సిద్ధనైనా తెలియకుండాహరి మద్గురువరేణ్యు విచే ద్వికశత్రుల్ల సంతానుండనై మాతచింతమాని మానవసేవచేసి సర్వసంగపరిత్యాగివి కమ్మనివిగ్రాదీపనవంచిత ద్యమనగాచేసి అచిరకాలంబునే వదిత్యాగిని కాగోరుచున్నాను నమమము మహాత్యము పోదారకంచి.

ఇట్లు,
తిరుమూరు ఆదిశేషారెడ్డిగారు.
రామలింగాపురం గ్రామం, పెద్దపు త్రైపుపోష్టు.
కోవూరుతాలూకా - నెల్లూరుజిల్లా

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

I. A. No. 580/47 O. S No. 365/47

(1) దువ్వూరు సుబ్బారెడ్డి
(2) పములాల సోమయ్య
(3) కేశబోయిన వెంకటస్వామి } వాదులు.
(1) నల్లపల్లి వెంకటసుబ్బారెడ్డి
(2) కలవలపూడి వెంకటక్రిష్ణయ్య } ప్రతివాదులు.

వాదులందరిపున చేయబడిన ప్రకటననోటీసు:

సూరూతాలూకా విడవలూరుగ్రామ పరిధిలో ప్రతిసంవత్సరం రాబడు దేవళ వరుమానపు హక్కుల విషయమై గ్రామస్తులందరి తరుపున వాదులు యీదావా దాఖలుచేసియున్నారు. గనుక యీవిషయమై గ్రామ రైతులలో ఎవరైనను ఎట్టి ఆక్షేపణలుండినను అట్టివారు తే 22—8—47 ది పగలు 10 గంటలకు యీకోర్టుయెదుట హాజరై తెలుపుకొనవలసినదిగా యిందుమూలముగా గ్రామ రైతులు యావన్మందికి తెలుపనైనది.

వ. విశ్వనాథరావు, వాదుల అడ్వకేట్.

నెల్లూరు డిస్ట్రిక్టు కోర్టులో

O. P. No. 64 of 47

గతించిన వావిలికొలను క్రిష్ణస్వామి రావుగారి ఆస్తి విషయమునుగురించి:—

(1) వావిలికొలను రామచంద్రగోపాలరావు (2) ఆగోపాలరత్నం (3) V. V. రంగరావు. పిటీషనర్లు.

NOTICE

పైనెంబరున పిటీషనర్లు తమ తండ్రికి చెందవలసిన తమకు Life Assurance & Indian Industrial & Co, Madras వారివల్ల రావలసిన రు 576-12-0 లకు తమ పేరట వార్సు సర్టిఫికేటును యిప్పించగోరి నెల్లూరుజిల్లా కోర్టులో దాఖలుచేసుకున్న పిటీషను విచారణకు తే 31-8-47 దీని వాయిదా వేయబడియున్నది గనుక సదరు విషయమునుగురించి ఆక్షేపణ యున్నవారు సదరు తేదీ పగలు 10 గంటలకు జిల్లా కోర్టువారియెదుట హాజరై ఆక్షేపణలను తెలుపుకొన గోరనైనది.

గంగ్రకోట వెంకటేశ్వరరావు, పిటీషనర్లతరఫు ప్లీడరు.

## కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వఫారాల పంపిణీ విధానము

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు యీక్రింది సర్క్యులర్‌ను జిల్లా కాంగ్రెస్ సంఘాలకు పంపారు:.

కొన్ని జిల్లాకాంగ్రెస్ పెత్తందారులు తమ పక్షీయులకుమాత్రమే కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వ ఫారములు విరివిగా అందజేస్తూ, యితరులకు ప్రాథమిక సభ్యత్వఫారాలు సకాలంలో, తగినన్ని ఇవ్వటంలేదనియు, సభ్యత్వఫారముల పంపకంలో మరెన్నో అవకతవకలు జరుగుతున్నాయని, పలుతావుల నుండి రాష్ట్ర సంఘకార్యాలయమునకు ఫిర్యాదులు వస్తున్నాయి. ఒక్కవిషయం మాత్రం నిజము. ప్రస్తుత కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వఫారముల పంపక విధానమువల్లనేమి, మరేకారణమువననేమి, కాంగ్రెసువాదులనేకులు యీ క్లిష్టసమయంలో పరస్పరసందేహాలకు గురియగుచు, సేవారాజకీయములనే క్రమంగా విస్మరించు చున్నట్లగపిస్తోంది.

కాంగ్రెస్ సంఘాలు యీక్రిందివిధానమును అనుసరించవలెనని కోరుచున్నాను.

జిల్లాకాంగ్రెస్‌సంఘాలు సరాసరి కోరినవెంటనే. జిల్లాలోని రాష్ట్రకాంగ్రెస్ సభ్యునకు 500 ఫారాలు. జిల్లా సంఘసభ్యునకు 200 ఫారాలు చొప్పున ఇవ్వవలెను. తాలూకా పట్టణసంఘాలకు ఆ సంఘాల సభ్యుల సంఖ్యననుసరించి, ఒక్కొక్క సభ్యునకు 100 ఫారములు చొప్పున పంచుటకు వీలుగా ఫారములు యివ్వవలెను. మరియు ఆయా తాలూకాలలోని గ్రామసంఘాలకు ఒక్కొక్క సంఘమునకు 100 ఫారములు చొప్పున అందజేయుటకు వీలుగా, తాలూకా సంఘాలకే, ఫారంలు సప్లయిచేసి తాలూకా, పట్టణసంఘాలవారి పంపకవిధానంపై అజమాయిషీ చేస్తూ, అందరికి సక్రమంగా ఫారాలు అందేటట్లు జిల్లాసంఘాలు చూస్తుండాలి. యిట్లు సంఘాలకు, సంఘసభ్యులకు మాత్రమేగాక, యితరకాంగ్రెస్ సేవకులకు జిల్లాసంఘమువారు, సప్లయి చేయవచ్చును.

ఇట్లు లభించినఫారాలుగాక, ఎవరికైన అదనంగా ఫారములు కావలిస్తే వారు ఎన్నిఫారాలను రుసుముతోసహా జమకట్టెదరో, అన్నిఫారములు మాత్రము తీసుకవెళ్ళుచుందురు. దీనివల్ల యేపరిస్థితిలోను యెవ్వరివద్దను నిర్ణీతకోటాను మించి, సభ్యత్వ ఫారాలు వుండజాలవు. సభ్యత్వఫారాల పంపకం. వసూళ్లలో కలుగుతూన్న అనేక యిబ్బందుల నెదుర్కొనుటకు యీ విధానమును తప్పనిసరిగ పాటించవలసి యుండును.

కనిగిరి డి. ము. కోర్టులో.

E. P. No. 117 of 47
O. S. No. 675 of 35

కోట బ్రహ్మయ్యశెట్టి .... వాది.

మరి 1.

బొట్లగూడూరు నారాయణప్పవగైరా ప్రతివాద్లు

ఇందుక్రింద వివరించిన స్థిరాస్తిని 6—10—47 తేది సా॥ 5 గంటకు కోర్టువారియెద్దుట యేలం జరుగును. గనుక కొనుగోలు చేయదలచినవారు ఆరోజుహాజరై పాటలు పెట్టుకోవలెను.

— ఆస్థి వివరం —

నెల్లూరు డి. డి యిలాకా కనిగిరి స. డి. లో చేరిన బొట్లగూడూరు గ్రామంలో మోపాడుప్రాజెక్టు క్రింద కోరుమెట్ట సర్వే నె 105 రు యు 12-45 ట్లు, నె 106/1 రు యు 0-52 ట్లు, నె 106/2 రు యు 0-51 ట్లు, నె 106/7 రు యు 0-57 ట్లు వెరశి యు 14-5 ట్లకు హద్దులు: [తూ] పాతపోలీపాంత్లభూమి కొంతవరకు బండ్లదారిడొంక కొంతవరకు [ద] బొట్లగూడూరు పొలములోనుంచి అప్పమాంబాపురం గ్రామపొలమునకు పారుదలయ్యే వంకకాల్వ [ప] బొట్లగూడూరు నరిసింహ్వాయ్యభూమి [ఉ] బొట్లగూడూరి వెంకట్రాయుడిభూమి. యీహద్దులలోనుండు భూమిన్ని. యీభూమిలోవుండు కన్నెదారి, సదరు బావికపరె మొత్తసామానులు కొలవలెనసహా యీ కోర్టువైల O. S. 477/40 రు డిక్రిబాకీ రు 2000 లు O. S. 70/42 రు డిక్రిబాకి రు 4000 లకు లోబడి సర్కారుపాట రు 12000—0—0 లు.

కొనకలూరు సుబ్బరాయుడు,
వాదితరఫుప్లీడరు.

---

కనిగిరి డి॥ ము॥ కోర్టులో.

O. S. 433 of 42 E. P. of 47

పాములూరు రాజాగారు .... వాది (D. H.)

సయ్యదు మహమ్మద్‌సాహెబ్‌వగైరాలు
(4) షేకు అబ్దుల్‌ఖాశింసాహెబు
(5) ఆ హాశమీసాహెబు
} ప్రతివాద్లు (J. D)

సా॥ వురయగిరి - వురయగిరితాలూకా 4, 5 ప్రతివాదులకు—

యీ నెంబర్లు వాదిగారు మీతాలూకు జప్తిచేయించిన స్థిరాస్తిని విక్రయమునరకుల నిర్ణయించుటకుగాను మీకు నోటీసునిమిత్తం తే 18—8—47 దికి వాయిదా వేయబడివున్నది. మీకేమైన ఆక్షేపణలున్న స్వయముగాగాని, లేక ప్లీడరుగారిద్వారాగా తెలుపుకొనవలసినది. లేనిఎడల మీపరోక్షమందు తీర్మానించబడును

చిమట రామారావు.
వాది అడ్వకేట్.

---

## ప్రకటన

నేను సుమారు 6 సం॥ పూర్వము మా కుటుంబమునుంచి విభాగమైవున్నాను. కనుక నా ఆస్థి, అప్పులు నేనే స్వయముగా అనుభవించుకొనుచున్నాను. కాబట్టి మా కుటుంబమునకున్నూ, నాకున్నూ దేహసంబంధమేగాని ఆర్థికవ్యవహారిక సంబంధము లేవిధమైనవీలేవని యిందుమూలముగా ఎల్లరకూ తెలియచేయడమైనది.

ఇట్లు
పుప్పగుంటూరి వెంకటేశ్వరరావు.
వెన్నూరు. నెల్లూరుజిల్లా.

---

**జీవమిత్ర** సీసా 1-కి రు. 1—8—0

సర్వనైన యింద్రియమును గట్టిపర్చి బలము కాంతి వీర్యవృద్ధి సంభోగశక్తి నిచ్చును.

యమ్. వి. శాస్త్రి అండ్ కొ.
ముప్పవరం, పెరిదేపిపోస్టు. (వయా) ఒంగోలు.

---

తెలుగుపత్రికాలోకాని కొక మాణ్నరాపం॥ ★ వస్తోంది!

## కంఠీరవ

— సచిత్రాంధ్ర మాసపత్రిక —

మాణ్నరావాలతో ఉన్నతఆశయాలతో చక్కటి కథలూ, గేయాలు, సినీమావ్యాసాలూ, విమర్శలతో, వ్యంగచిత్రాలతో సరికొత్త రీరుంతో సర్వాంగ సుందరంగా మీ ఆదరాభిమానాలను చూరగొనేందుకు త్వరలోవస్తోంది.

విడిప్రతి 0—4—0 సం॥ చందా 3—8—0

సంపాదకుడు : బి. విశ్వేశ్వరరావు.

- రచయితలు: తమ చక్కటికథలూ, గేయాలూ వ్యాసాలు, విమర్శనలూ పంపవలెనని మనవి.
- ఏజంట్లు: ప్రతిచోటా ఏజంట్లుకావాలి. వెంటనే దరఖాస్తులు పంపుకొన కోరుచున్నాము,

మేనేజరు : కంఠీరవ
10 తంబ్యాముదలివీధి, సౌకారుపేట - మద్రాసు.

---


D.C.M. 78. B..




నాణ్యమైన, అధికమైన వరి, గోధుమ తదితర దినుసుల పంటలు.

మీభూమి మాగాణి అయినా లేక మెట్ట అయినా, ఇసుక లేక గులక కలిగినది అయినా దానికి తగినబలం చేకూర్చి, మామూలుగా పండేది అధికం కావాలంటే తగినంత ఫాస్ఫేట్లు ఎరువులు యీయటం అవసరము.

మీ భూమిని తిరిగి సారవంతంగా చేయటానికి




డి. సి. యమ్. సూపరు ఫాస్ఫేట్లు అత్యుత్తమమైన ఎరువు, ముఖ్యంగా వరి, గోధుమ, టీ కాఫీ, పొగాకు, రబ్బరు, చెరకు, బంగాళా దుంపలు, పళ్లు, కూరగాయలు జనప, జొన్న మొదలైన పంటభూములకు అమోఘమైనది.

సూపర్ ఫాస్‌ఫేట్ల ప్రయోజనాలు, వెలలు మొదలైన వివరాలకు

డి. సి. ఎమ్. కెమికల్‌వర్క్సు, పోస్టుబాక్సు నెం. 211 నజాఫ్‌ఘర్‌రోడ్డు, ఢిల్లీ.

We have pleasure in Introducing
Ourselves on this

# Momentous Day
*of*
# Our Independence

AS SOLE DISTRIBUTORS FOR THIS DISTRICT FOR THE FOLLOWING GOODS:—

(A) World Renowned "**MARVIN**" Lady's and Gents **WRIST WATCHES** in up-to-date styles from 15 to 17 jewels - Waterproof and Non Magnetic costing from Rs. 104 to 350.

(B) **BENNETTO CYCLES**:- 24" frames, Rims 28" × 1½", Handles, Cranks, Crank Wheel, Hubs and Spokes Chromium plated complete with Bell, Pump, ½ or Full Gear Cases, Saddle and Toolkit with Indian made Tyres and Tubes of Real Rubber- The Sports Models are fitted with a special 3 speed Gear Wheel Ratio change, Sports Rims and Clamp action Braking System. Lighter and Stronger than **STEEL**.

(C) **PLASTIC AIR FLIGHT CIRCULATORS**:- Silent - Beautiful - Efficient. A new idea in cooling: Accomplished through extensive research in aerodynamic engineering the Novel principle of this cooler involves the drawing of large amounts of cool air from the lower levels of a room and constantly redistributing it as a gently moving mass to the proper zone where cooling is most appreciated.

(D) **KWIK PLASTIC FLASH LIGHTS**: Fixed focus of 750 ft. shockproof and Waterproof with special bulb and 3 position switch.

(E) American Biscuits "**RITZ**" **BUTTER FLAVOURED COOKIES** and **NABISCO SHREADED WHEAT**.

(F) **BEECH NUT - FOOD PRODUCTS**:- Strained and chopped in 24 varieties.

(G) **REFRECERATORS RADIOS** and other latest Electrical goods.

Please
Watch These Columns For Further Bulletins.

Visit Our SHOW ROOM once
and
MAKE THE DAY HAPPIER.

*For Trade Enquiries refer to:*

THE

## Commerce International Limited
TRUNK ROAD :: :: :: NELLORE.

*Retail Distributors in Nellore Town*

**ELEGANT STORES,**
NELLORE.


Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press 176 Danduvari St. & 99 Thipparajuvari St, Nellore.